


Extension Lecture on 23 December, 2024 by Department of Telugu.

నవతెలంగాణ

## తెలుగు సాహిత్యంపై సెమినార్

**నవతెలంగాణ-ఓయూ**

తెలుగు సాహిత్య అధ్యయన ప్రారంభమే వివిధ శాస్త్రాల నేపథ్యంతో విస్తరించిందని ప్రముఖ విమర్శకులు, ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ గంపా వెంకట రామయ్య అన్నారు. ఆర్ట్స్ కళాశాల వేదికగా, తెలుగుశాఖ అధ్యక్షులు ప్రొ. సాగి కమలాకర శర్మ అధ్యక్షతన నిర్వహించిన అతిథి ఉపన్యాస కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన తెలుగు సాహిత్య విమర్శ, పరిశోధన రంగాల్లో నూతన కోణాలను వెలికితీసే విధంగా అధ్యయనాలు రావాలన్నారు. గతంలో జరిగిన అధ్యయనాలపై కూడా పునర్మూల్యాంకనం కోణంలో అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. వివిధ శాస్త్రాల గురించి తెలియజేస్తూ, వాటిని సాహిత్యానికి ఎలా అన్వయించవచ్చో వివరించి చెప్పారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి. కాశీం మాట్లాడుతూ సాహిత్యం, సమాజం పరస్పర ఆధారితాలని అన్నారు. తెలుగు సాహిత్యాన్ని వివిధ శాస్త్రాల నేపథ్యం నుంచి అర్థం చేసుకున్నప్పుడు నూతన అధ్యయన మార్గాలు ఏర్పడతాయని చెప్పారు. సామాజిక శాస్త్రాలను సాహిత్యం సజనాత్మకంగా వ్యాఖ్యానించిన సందర్భాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు డా. ఏలే విజయలక్ష్మి, డా. చంద్రయ్య, ఇమ్మిడి మహేందర్ వంటి అధ్యాపకులతో పాటు పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.


Date: 24/12/2024, Edition: HYDERABAD, Page: 6
Source : https://epaper.navatelangana.com/








తెలుగు సాహిత్య అధ్యయన ప్రారంభమే వివిధ శాస్త్రాల నేపథ్యంతో విస్తరించిందని ప్రముఖ విమర్శకులు, ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ గంపా వెంకట రామయ్య గారు వ్యాఖ్యానించారు. ఆర్ట్స్ కళాశాల వేదికగా, తెలుగుశాఖ అధ్యక్షులు ప్రొ. సాగి కమలాకర శర్మ గారి అధ్యక్షతన నిర్వహించిన అతిథి ఉపన్యాస కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన తెలుగు సాహిత్య విమర్శ, పరిశోధన రంగాల్లో నూతన కోణాలను వెలికితీసే విధంగా అధ్యయనాలు రావాలని అన్నారు. గతంలో జరిగిన అధ్యయనాలపై కూడా పునర్మూల్యాంకనం కోణంలో అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. వివిధ శాస్త్రాల గురించి తెలియజేస్తూ, వాటిని సాహిత్యానికి ఎలా అన్వయించవచ్చో వివరించి చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి. కాశీం గారు మాట్లాడుతూ సాహిత్యం, సమాజం పరస్పర ఆధారితాలని అన్నారు. తెలుగు సాహిత్యాన్ని వివిధ శాస్త్రాల నేపథ్యం నుంచి అర్థం చేసుకున్నప్పుడు నూతన అధ్యయన మార్గాలు ఏర్పడతాయని చెప్పారు. సామాజిక శాస్త్రాలను సాహిత్యం సృజనాత్మకంగా వ్యాఖ్యానించిన సందర్భాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు డా. ఏలే విజయలక్ష్మి, డా. చంద్రయ్య, ఇమ్మిడి మహేందర్ వంటి అధ్యాపకులతో పాటు పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు